Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం ★ 2016 - 2026 ★
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in | సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం 04/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి



**⏭ విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్?రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ (మిగతా 2లో)

# వీసా గడువు ముగిసినా ఇక్కడే




**⏭ ప్రత్యేక డ్రైవ్‌లో 49 మందిని గుర్తించిన పోలీసులు**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వీసా గడువు ముగిసినా నగరంలోనే ఉంటున్న 49 మంది విదేశీయులను పోలీసులు గుర్తించారు. డ్రైవ్?లో పట్టుబడిన వారిని ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లకు తరలించారు. ఇప్పటికే 12 మంది అక్రమ విదేశీయులను అధికారులు స్వదేశాలకు డిపోర్ట్ చేశారు. తనిఖీల్లో విదేశీయుల అక్రమ దందాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు గుర్తించారు. పోలీసులు విదేశీయుల వద్ద గంజాయి, మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.

**అక్రమ విదేశీయులకు అడ్డా టోలిచౌకీ**

అత్యధికంగా టోలిచౌకీ పరిధిలో 30 మంది అక్రమ విదేశీయులు పట్టుబడ్డారు. డ్రగ్స్ తీసుకుంటూ ముగ్గురు సౌత్ సుడాన్ విద్యార్థులు పట్టుబడ్డారు. అంతేకాకుండా వ్యభిచారం, నకిలీ కరెన్సీ దందాలు చేస్తున్న విదేశీయులను పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో విదేశీయులకు ఆశ్రయం (మిగతా 2లో)

# కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్



**⏭ నిరంతర విద్యుత్‌కు అనూహ్య డిమాండ్**

**⏭ కొందామన్నా దొరకట్లేదు!**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
ఎల్?నినో రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీవ్రమైన వేడి, ఉక్కపోత కారణంగా వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరడంతో విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) విద్యుత్‌ను కొనుగోలు చేద్దామన్నా దొరక్కపోవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వర్షాకాలంలో కూడా వానలు లేకపోవడం, జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడం వల్ల కరెంట్?కు అనూహ్యంగా డిమాండ్ పెరిగింది. సాధారణంగా ఏటా 6 నుంచి 7 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకొని నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తారు. అయితే ఈ ఏడాది డిమాండ్ ఒక్కసారిగా 23 శాతం నుంచి 88 శాతం వరకు పెరగడంతో డిస్కంలు అల్లాడుతున్నాయి.

**88.9 శాతం అధిక డిమాండ్**

తెలంగాణలో వర్షాకాలంలో మునుపెన్నడూ లేని విధంగా సెప్టెంబర్ 9, 2026న 19,543 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైంది. కిందటి ఏడాది ఇదే రోజున 15,906 మెగావాట్లు మాత్రమే ఉంది. ఇదే రికార్డు స్థాయిగా భావిస్తున్న తరుణంలోనే (మిగతా 2లో)

# ఫిబ్రవరి 3న క్వాంటమ్ కంప్యూటర్ ఆవిష్కరణ

**⏭ ప్రతిచోటుకూ అమరావతి నుంచే సరఫరా : సీఎం చంద్రబాబు**



**టి మీడియా , అక్టోబర్ 3 ,విజయవాడ :**
టెక్నాలజీ ఆవిష్కరణలకు ఏపీని హబ్‌గా మార్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరుగుతున్న పాన్ ఐఐటీ సమ్మిట్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను పరిశీలించిన సీఎం ఆక్సి ఏరోస్పేస్ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించి, సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు దానిపై సంతకం చేశారు.పెట్రోల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలను గంటల్లోనే ఈవీలుగా మార్చే సాంకేతికతపై వివరాలు తెలుసుకుని, ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖాన్ని స్కాన్ చేసి నిమిషాల్లో ప్రాథమిక ఆరోగ్య నివేదిక అందించే యాప్‌పైనా ఆరా తీశారు. స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమలులో టెక్నాలజీ వినియోగంపై చిన్నారులు ఇచ్చిన ప్రజెంటేషన్‌ను ఆసక్తిగా విన్న సీఎం వారిని అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.ఫఅలాగే పాన్ ఐఐటీ సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ ఐఐటీల డైరెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ఐఐటీలతో కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ఐఐటీ ఖరగ్‌పూర్, తిరుపతి, జమ్మూ, హైదరాబాద్, ధన్‌బాద్, వారణాసి, భువనేశ్వర్ ఐఐటీల డైరెక్టర్లు హాజరయ్యారు. రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల ఏర్పాటు, ఐఐటీల నుంచి సాంకేతికత బదిలీ, పట్టణీకరణలో డీప్‌టెక్ వినియోగం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం ఐఐటీల సీఎక్స్‌ఓలు, వెంచర్ క్యాపిటలిస్టులతోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. సమ్మిట్‌లో భాగంగా 'స్వర్ణాంధ్ర విజన్ కోసం ఆవిష్కరణలకు ఊతం' థీమ్‌తో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్న ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది భారతీయులేనని, దేశ ప్రగతికి సమాజంలో తెలివైన వారంతా కలిసి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. "అమరావతిలోనే మొట్టమొదటి (మిగతా 2లో)

# ఎవరి ఓట్లు ఉంచాలన్నది బీజేపీ కార్యాలయం నుంచి లిస్ట్

**⏭ నటుడు ప్రకాశ్ రాజ్**



**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
ఓటర్ల జాబితాలో ఎవరి ఓట్లు ఉంచాలన్నది బీజేపీ కార్యాలయం నుంచి లిస్ట్ వెళ్తోందని నటుడు ప్రకాశ్?రాజ్ ఆరోపించారు. పారదర్శకంగా ఉన్న ఓటర్ల జాబితాకు ఎస్ఐఆర్ అనే పరీక్ష పెట్టారని మండిపడ్డారు. హైదరాబాద్? ప్రెస్?క్లబ్?లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకాశ్?రాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఈసీ, కేంద్రప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు.

**ఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి**

సర్? పేరుతో ప్రజలు తాము బతికి ఉన్నామని నిరూపించుకోవాల్సిన పరిస్థితి కల్పించారని నటుడు ప్రకాశ్‌రాజ్ ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వల్ల దేశవ్యాప్తంగా ఏం జరిగిందో అందరికీ తెలుసని, దాదాపు 13 కోట్ల మంది ఓటర్లు అనర్హులయ్యారని విమర్శించారు. ఈసీ తీసుకున్న నిర్ణయం తప్పని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ప్రకాశ్?రాజ్ డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసే కమిటీ నిబంధనలు మార్చాలని, 2023 నుంచి ఈసీ తీసుకున్న నిర్ణయాలపై సుప్రీంకోర్టు విచారణ జరపాలని ప్రకాశ్‌రాజ్ డిమాండ్ చేశారు. జ్ఞానేశ్‌కుమార్, ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్?షాలపై కేసు పెట్టాలని ప్రకాశ్‌రాజ్ డిమాండ్ చేశారు. 'ఈసీలో ఇద్దరు కమిషనర్?లు చెప్పింది భిన్నాభిప్రాయమా, జ్ఞానేశ్?కుమార్ ఒక్కరే చెప్పింది సరైందా' అని ప్రకాశ్?రాజ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈసీ యాప్ ఎందుకు మార్చాల్సి వచ్చిందన్నారు.
"గణేశ్ నిమజ్జనం పూర్తయ్యింది, జ్ఞానేశ్ నిమజ్జనం ఉంది. 2025 ఫిబ్రవరిలో ఓటర్ల జాబితా ప్రకటించి వెంటనే ఎస్ఐఆర్ ఎందుకు చేపట్టారు? 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు ఉండాల్సిన వ్యవస్థ మనది. పారదర్శకంగా ఉన్న ఓటర్ల జాబితాకు ఎస్ఐఆర్ అని పరీక్ష పెట్టారు. ప్రభుత్వమే జారీ చేసిన ఆధార్‌కార్డు ఓటుకు ఎందుకు ప్రామాణికం కాదు. బెంగాల్ (మిగతా 2లో)

# మద్యం మత్తులో తెలంగాణ టాప్..

**⏭ మహిళల్లోనూ పెరుగుతున్న వినియోగం**

**⏭ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 షాకింగ్ రిపోర్ట్!**




**టి మీడియా , అక్టోబర్ 3 , ఢిల్లీ బ్యూరో:**
మద్యం వినియోగంలో తెలంగాణ మరోసారి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 తాజా గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న పురుషుల్లో 43.9 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు (మిగతా 2లో)

# రగ్బీలో సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులు



**టీ మీడియా,అక్టోబర్ 3,సింగరేణి(కారేపల్లి):** అస్మిత సిటీ రగ్బీ లీగ్ పోటీల్లో కారేపల్లి మైనార్టీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు.ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సెప్టెంబర్ 29న నిర్వహించిన రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.అండర్–15 విభాగంలో కారేపల్లి మైనార్టీ గురుకుల జట్టు రన్నరప్‌గా నిలవగా,అండర్–18 విభాగంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.రెండు విభాగాల్లోనూ విద్యార్థులు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో క్రీడాకారులను ప్రిన్సిపాల్ డీ.సావిత్రిఅభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మైనార్టీ గురుకులాల్లో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుండాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.రగ్బీలో విద్యార్థులకు శిక్షణ అందించి వారి ప్రతిభను వెలికితీసిన పీఈటీ,పీడీలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధనకు స్పెషల్ టీచర్లు

**⏭|8వ తేదీ వరకు**

**దరఖాస్తులకు అవకాశం**




**టీ మీడియా,అక్టోబర్ 3,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోని కారేపల్లి మోడల్ స్కూల్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించేందుకు స్పెషల్ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ ఎలియట్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టులను తాత్కాలిక నియామక పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులు నవంబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీలోగా తమ దరఖాస్తులను కారేపల్లి మోడల్ స్కూల్‌లో సమర్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు.గడువు ముగిసిన తర్వాత అందే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోరని తెలిపారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**టీ మీడియా,అక్టోబర్ 3,సింగరేణి(కారేపల్లి):** గర్భిణులు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ సీడీపీవో కే.ఉమ అన్నారు.జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా శనివారం కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీవో ఉమ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పౌష్టికాహారం అందించే కేంద్రాలుగానే కాకుండా బహుళార్థక సేవా కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు.చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడంతోపాటు వారి ఆరోగ్యం,ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి పునాదులు [illegible] పేర్కొన్నారు.గర్భిణులు,బాలింతలు,చిన్నారులు సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించుకోవచ్చన్నారు.చిరుధాన్యాలు,ఆకుకూరలు,పప్పుధాన్యాలు,కూరగాయలు,పండ్లను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యశీల,వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట పై చెట్లు ముళ్ల పొదలతో ఇబ్బంది

**⏭| స్పందించిన కౌన్సిలర్**



**టీ మీడియా, అక్టోబర్ 03 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో 5 వ వార్డ్ కు సంబంధించిన పలువురు వ్యవసాయ రైతులు ప్రజలు వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివను కలిసి తాటిమాన్ చెరువు కట్ట దారి వెంట కంపచెట్లు ముళ్ల పొదలతో నిండి ఉండడం వలన వ్యవసాయ పనుల కొరకు వెళ్లే రైతుల ఎద్దుల బండ్లు ట్రాక్టర్లు గడ్డి బండ్లు కట్టపై తిరగడానికి ఇబ్బందిగా ఉన్నది అని తెలియజేయడంతో వార్డ్ కౌన్సిలర్ రైతులు చెప్పిన విషయంపై తక్షణం స్పందించి తాటి మాన్ చెరువు కట్టపై ఉన్నటువంటి ముళ్ళ పొదలను కంప చెట్లను జె సి బి సహాయంతో తొలగించారు ఈ కార్యక్రమంలో ఎస్ బీచుపల్లి గౌడ్ టి నాగరాజు జి బాలపీర్ జి జగన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**⏭|సత్తుపల్లి, కల్లూరులో అభివృద్ధి**

**పనులకు శ్రీకారం**



**టి మీడియా , అక్టోబర్ 3 , సత్తుపల్లి/కల్లూరు:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం సత్తుపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. సత్తుపల్లిలోని ద్వారకాపురి కాలనీలో, గాంధీనగర్ లో, గుడిపాడు, కల్లూరులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తల్లాడ మండలం పినపాక ఎస్సీ కాలనీలో ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులైన పేదల గడపగడపకూ చేరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో.. పలువురు ప్రజాప్రతిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



**టీ మీడియా, అక్టోబర్ 3 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని తొమాలపల్లి గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుడిసె అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది .గ్రామంలోని లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గిర్దావర్ రాఘవేంద్ర ,జిపిఓ పరమేశ్వర్, ఉప సర్పంచ్ గుడిసె రాంబాబు ,వార్డు మెంబర్లు ఉమేష్ గౌడ్ ,లక్ష్మి , ఘట్టమ్మ, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి మన్నెం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాస్ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అవగాహన కార్యక్రమం




**టి మీడియా, అక్టోబరు 3 ,అమరచింత :** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించన కార్యదర్శి కురుమయ్య ఎస్ ఐ ఆర్ డి ఆధ్వర్యంలో, ఆర్.బి.ఐ ఫండ్ ప్రోగ్రాం సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాలు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, కేవైసీ, , ఓటిపి మోసాల నివారణ, బ్యాంకు రుణాలు, ప్రైవేట్ రుణాలు, ఆర్థిక భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన అమరచింత యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, మున్సిపల్ మీటింగ్ హాల్‌లో ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన గురించి మాట్లాడినారు. ఎస్ ఐ ఆర్ డి కార్యదర్శి కురుమయ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో అమరచింత బ్యాంకు మేనేజరు రామకృష్ణ, ఏపిఎం యువరాజ్ , మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్, మెప్మా సిబ్బంది మున్సిపాలిటీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత అండ చైర్మెన్



**టీ మీడియా, అక్టోబర్ 03 పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని 9 వ వార్డుకు చెందిన రాయగిరి చంద్ర శేఖర్ అనారోగ్యం బారిన పడి తీవ్ర అస్వస్థతకు గురి అయ్యి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న అతనికి పలువురి సూచనలతో సాయంతో సి ఎం అర్ ఎఫ్ నిధులకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ను సాయం కోరాడు చైర్మెన్ వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చాడు సానుకూలంగా స్పందించి సి ఎం అర్ ఎఫ్ నిధుల నుంచి చెక్కు విడుదల బాధితుడికి చెక్కు అందించిన మున్సిపల్ చైర్మెన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ బాధితుడు చైర్మెన్ కు ఎం ఎల్ ఏ కు కృతజ్ఞతలు తెలిపారు ఆపదలో అదుకున్న వారు చల్లగా వుండాలని అన్నారు.

# అంగన్ వాడిలకు అయాలకు సన్మానం



**టీ మీడియా, అక్టోబర్ 3 ,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అంగన్ మిలాన్ కార్యక్రమం నిర్వహించారు పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ నాయుడు అధ్యక్షతన అంగన్వాడి టీచర్లకు ఆయాలను శాలువా పూలమాలలతో సన్మానించారు మోది 25 సంవత్సరాల ప్రజా సేవలో సేవా సంకల్పు అభియాన్ లో బాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ జెడ్ పి చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బా జ పా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిదుల కేటాయింపు, పనుల నాణ్యత విచారణ చేపట్టాలి

**⏭ మక్తల్ టౌన్**

**బీజేపీ కార్యదర్శి బ్యాటరీ రాజు**

**టీ మీడియా, అక్టోబర్ 3 మక్తల్ :**
మక్తల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య పనులపై బిజెపి కార్యదర్శి రాజు స్పందిస్తూసుమారు రూ.18 లక్షలు కేటాయించి, ప్రైవేట్ లేబర్‌తో పారిశుద్ధ్య పనులు చేపట్టినప్పటికీ మార్కెట్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీల పూడిక ఎందుకు తీయలేదని, పైపైన చెత్త తొలగించి, అసలు డ్రైనేజీ పూడికను అలాగే వదిలేయడం ఏంటి అని ప్రశ్నించారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసిన తర్వాత కూడా నామమాత్రపు, నాసిరకం పనులు ఎవరు ,ఎందుకు చేశారు? ప్రైవేట్ లేబర్ ఉన్నప్పుడు మున్సిపల్ లేబర్‌ను ఎందుకు వినియోగించారు, ఈ నిర్లక్ష్యమైన పనితీరును, నాసిరకం పనులను, ప్రజాధనం వృథా అయ్యే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తునారాయణపేట జిల్లా కలెక్టర్ ఈ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిధుల కేటాయింపు, పనుల నాణ్యత, నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రజాధనం ప్రజల కోసమే నిధులకు తగ్గట్టుగా పనుల పై పూర్తిస్థాయిలో విచారణ జరగాలనీ కోరారు.

# ఇండ్లాతండాలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**టి మీడియా , అక్టోబర్ 3 , ఇల్లందు:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున ఇల్లందు సబ్‌డివిజన్ పోలీసు సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బందితో కలిసి కొమరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇండ్లాతండా గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. 30 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోల ధ్రువపత్రాలు పరిశీలించి సరియైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అలాగే గంజాయి వంటి అక్రమ మాదకద్రవ్యాల విక్రయాలు, నిల్వలు, గుడుంబా తయారీ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, విలువైన మరియు విశ్వసనీయ సమాచారాన్ని అందించిన వారికి తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, టీజీఎస్పీ సిబ్బంది కలిపి మొత్తం 60 మంది పోలీసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు



**టి మీడియా, అక్టోబర్ 3 , ఖమ్మం రూరల్:**
ఏదులాపురం మున్సిపాలిటీలో సీపీఐకి భారీ షాక్ తగిలింది. సీపీఐ అనుబంధ ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డుకు చెందిన గోపీ, 29వ వార్డు కు చెందిన నరుణ్ తేజ్ లు ఈ మేరకు సీపీఐ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు 28వ వార్డు కు చెందిన రంగిశెట్టి ఉదయ్, మాతంగి వినోద్, 32వ వార్డుకు చెందిన దారావత్ భాస్కర్, దారావత్ జాను, భూక్యా రవి, ఎర్రంశెట్టి శ్రీను తదితరులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన వారు మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న కృషికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం శ్రీనన్నతోనే సాధ్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ చేరికలతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ఈ నెల 28న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు రోజు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం నుంచి భారీ ఎత్తున సీపీఐ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు, కార్యకర్తలు చేరనున్న సందర్భంగా బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు తెలిపారు.

# ఆకుపచ్చగా మారిన జలాలు

**⏭ విపరీతమైన దుర్వాసన**

**టి మీడియా , అక్టోబర్ 3 , జోగులాంబ గద్వాల :**
జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయం బ్యాక్ వాటర్ రంగు మారుతున్నాయి. నాలుగైదు రోజులుగా ముదురు ఆకుపచ్చని రంగులో కనిపిస్తున్నాయి. దీంతో మత్స్యకారులు, పక్కన గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకలోని పరిశ్రమల వ్యర్థాలు కృష్ణా నదిలోకి వదులుతుండటంతో కలుషితం అవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



**రంగు మారుతున్న జూరాల ప్రాజెక్టులోని నీరు**
జోగులాంబ గద్వాల జిల్లా ప్రియదర్శిని జూరాల జలాశయంలో గత 4 రోజులుగా నీరు ఆకుపచ్చ రంగులోకి మారడం ఆందోళనలకు తావునిస్తోంది. దుర్వాసన వస్తుండటంతో మత్స్యకారులు, రైతులు, పర్యాటకులు కలవరపడుతున్నారు. జూరాల ప్రాజెక్టు నిర్మించినప్పటి నుంచి ఈ విధంగా నీరు రంగు మారడం, దుర్వాసన రావడం ఇదే తొలిసారని మత్స్యకారులు చెబుతున్నారు. చేపలు పట్టేందుకు నీటిలోకి దిగినప్పుడు చర్మ సంబంధిత ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగైదు రోజుల నుంచి జూరాలలో నీరు రంగు మారుతుంది. ఎందుకు రంగు మారుతుందో తెలియడం లేదు. ఆకుపచ్చ రంగులోకి మారడం వల్ల పర్యాటకులు ఎవరూ రావడం లేదు. వచ్చిన వారు ఆ దుర్వాసనకు ఉండలేక వెంటనే వెళ్లిపోతున్నారు. – మాణిక్యమ్మ, స్థానికురాలు

**నీటిని అధికారులు శాస్త్రీయంగా పరీక్షించాలి**
రాయచూరు ప్రాంతంలోని దేవసుగూరు వైపు ఉన్న పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు జలాశయంలోకి చేరుతున్నాయేమోనని కొందరు మత్స్యకారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధరణ కావాల్సి ఉంది. జూరాల నీటిపై ఆధారపడుతున్న ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు తాగు నీటి భద్రతపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. నీటిని తక్షణమే శాస్త్రీయంగా పరీక్షించి, ప్రజలకు వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ల్యాబ్ పరీక్షలు చేయిస్తామన్న డీఈ నాగేశ్వరరావు**
నీరు రంగు మారుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని డీఈ నాగేశ్వరరావు తెలిపారు. వాటర్‌గ్రిడ్ అధికారులకు సమాచారం ఇచ్చామని, నమూనాలు సేకరించి ల్యాబ్ పరీక్షలు చేయిస్తామని చెప్పారు. వారం రోజుల కిందట నీటి పరీక్షలు చేశామని, ఎలాంటి కలుషితాలు తేలలేదని వాటర్ గ్రిడ్ డీఈ రవిచంద్రరెడ్డి చెప్పారన్నారు. సాగు నీటి శాఖ అధికారుల సూచనల మేరకు మరోసారి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిస్తామని వివరించారు.

అధికారులు తక్షణం స్పందించి జూరాల జలాశయంలో నీరు రంగు ఎందుకు మారింది? మారడానికి గల కారణాలు ఏమిటి? ఇలా రంగు మారడం వల్ల ఏమైనా హాని జరుగుతుందా? అనే అంశాల మీద పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు. జలాశయ నీటిని సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరీక్షించి, నీరు తాగునీటికి, సాగునీటికి, మత్స్య సంపదకు సురక్షితమేనా అన్న విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నారు. నీటి రంగు మారడానికి, దుర్వాసనకు అసలు కారణం ఏమిటో శాస్త్రీయంగా నిర్ధారించి, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని మత్స్యకారులు, రైతులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బల్లి పడిన నీరు తాగిన కార్మికులు

**⏭ కాసేపటికే వింత ప్రవర్తన**

**టి మీడియా , అక్టోబర్ 3 , జగ్గయ్యపేట:**
బల్లి పడిన నీరు తాగి 12 మంది కార్మికులు అస్వస్థతకు గురైన ఘటన ఏపీ ,తెలంగాణ సరిహద్దులోని భద్రాద్రి ఐరన్ ఓర్ ఫ్యాక్టరీలో వెలుగు చూసింది. వివారల్లోకి వెళ్తే.. ఫ్యాక్టరీలో కార్మికుల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్‌లో ఓ బల్లి పడి మృతి చెందింది. ఈ విషయాన్ని ఎవరూ గమనించకపోవడంతో, రోజులాగే కార్మికులు ఆ ట్యాంక్ నీటినే తాగారు. ఆ నీరు తాగిన కొద్దిసేపటికే కార్మికుల్లో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు, తలనొప్పి వంటి లక్షణాలు మొదలయ్యాయి. పరిస్థితి విషమించడంతో కొందరు కార్మికులు ఫ్యాక్టరీలోనే కుప్పకూలారు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఇతర సిబ్బంది బాధితులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.





**ఆస్పత్రిలో 12 మంది.. 24 గంటల అబ్జర్వేషన్**
ప్రస్తుతం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మొత్తం 12 మంది కార్మికులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో బీహార్‌కు చెందిన కార్మికులు కూడా ఉన్నారు. వీరిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండటంతో వైద్యులు వారికి ప్రత్యేక వైద్య బృందంతో చికిత్స అందిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా మొత్తం 12 మంది కార్మికులను 24 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. వైద్యులు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం గమనిస్తూ అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారు.

**నిర్ధారణ కావాల్సిందే!**
కార్మికులు అస్వస్థతకు గురికావడానికి ట్యాంక్‌లో బల్లి పడటమే కారణమా లేక మరేవైనా ఇతర కారణాలు ఉన్నాయా అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. నీటి నమూనాలను పరీక్షించిన తర్వాతే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు ఈ ఘటనతో ఫ్యాక్టరీలోని తాగునీటి ట్యాంక్ నిర్వహణ తీరుపై తీవ్ర చర్చ మొదలైంది. ట్యాంక్‌కు సరైన మూత ఉందా లేదా, బల్లి లోపలికి ఎలా పడింది, ట్యాంక్‌ను చివరిసారిగా ఎప్పుడు శుభ్రం చేశారు, నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారా లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 24 గంటల వైద్య పరిశీలన, నమూనాల వైద్య పరీక్షల అనంతరం కార్మికుల అస్వస్థతకు గల ఖచ్చితమైన కారణం తేలనుంది.

# ప్రతి ఇంటా జ్వర పీడితులు

**⏭ ఆస్పత్రుల్లో రోగుల బారులు**

**టి మీడియా , అక్టోబర్ 3 , ఖమ్మం :**
ఖమ్మం జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. పల్లె, పట్నం తేడా లేకుండా ప్రతి ఇంటా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులు పెద్ద ఎత్తున బారులు తీరుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఇంటింటి ఫీవర్ సర్వేలో దాదాపు వేలాది మంది బాధితులు బయటపడ్డారు.ఖమ్మం జిల్లాలో విషజ్వరాల వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. ఖమ్మం జిల్లాతో పాటు పక్కన ఉన్న సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి బాధితులు వస్తున్నారు. ఓపీ సేవలు అందించి మరీ విషమంగా ఉన్నవారిని ఇన్ పెషేంట్లుగా చేర్చుకుని వైద్యం అందిస్తున్నారు.వాతావరణంలోని మార్పుల వల్ల 10–20 శాతం జ్వరాల కేసులు పెరిగాయి. ఔట్?పేషెంట్?లు కూడా పెరిగారు. ప్రస్తుతం ఆసుపత్రి వార్డులో 20 జ్వరం కేసులు ఉన్నాయి. అందులో నలుగురు డెంగీ పాజిటివ్? వచ్చిన వారు ఉన్నారు. డెంగీ కిట్?లు, మలేరియా కిట్?లు, మెడిసిన్?, డాక్టర్లు కావాల్సినంత అందుబాటులో ఉన్నారు. ఎలాంటి కొరత లేదు. ఫీవర్ కేసులు ఇంకా పెరిగినా సమర్థంగా ఎదుర్కొంటాం. – డా.నరేందర్, సూపరింటెండెంట్, ఖమ్మం జీజీహెచ్



గత నెలలో 847 ప్రత్యేక వైద్య బృందాలతో సర్వే జ్వరాల వ్యాప్తితో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గత నెలలో సర్వే చేయించారు. ఇందులో అనేక మంది జ్వరాల బారిన పడినట్లు తేలింది. జిల్లా వ్యాప్తంగా 4,19,707 ఇళ్లను లక్ష్యంగా చేసుకొని 847 ప్రత్యేక వైద్య బృందాలతో సర్వే నిర్వహించారు. మొదటి రౌండ్?లో 3,742, రెండో రౌండ్?లో 4,179, మూడో రౌండులో 3,527, నాలుగో రౌండులో 4,535 మంది జ్వరపీడితులు ఉన్నట్లు తేలింది. విష జ్వరాలతో పాటు డెంగీ, మలేరియా వంటి జ్వరాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల ఖమ్మం ఆస్పత్రికి వచ్చే రోగుల్లో జ్వరాల కేసులు అధికంగా నమోదవుతున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. విష జ్వరాలతో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెబుతున్నారు. వైరల్ ఫీవర్స్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో వైద్యారోగ్య సిబ్బంది ప్రజలకు పలు జాగ్రత్తలు సూచిస్తున్నారు. దీంతో పాటు ఇంటింటికీ వెళ్లి విష జ్వరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

# ఖమ్మంలో కల్తీ టీ పొడి కలకలం

- **నకిలీ పేర్లు, ఫుడ్ సర్టిఫికెట్లు..**
- **మున్సిపల్ రికార్డుల్లో లేని ఇంటి నంబర్, అడ్రస్‌లు**

**టీ మీడియా, అక్టోబర్ 3, ఖమ్మం బ్యూరో:**
ఖమ్మం జిల్లాలో కల్తీ టీ పొడి వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యత లేని, కల్తీ టీ పొడి వినియోగంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ఈ టీ పొడి వల్లే అనారోగ్య సమస్యలు వస్తున్నాయని నిర్ధారించడానికి వైద్యపరమైన ఆధారాలు అవసరం.
'బార్గోడియా టీ' పేరుతో ఉన్న ప్యాకెట్లలో కిలో రూ.200కే లూజ్‌గా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో ఇద్దరు టీ పొడి డీలర్లు ఇళ్లను గోదాములుగా మార్చి రిటైలర్లకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారు స్వయంగా ఔట్‌లెట్లు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.
నగరంలోని బొమ్మన సెంటర్ సందులో ఉన్న 'పవన్ మార్కెటింగ్' పేరుతో టీ పొడి ప్యాకింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ప్యాకింగ్‌పై పేర్కొన్న ఫుడ్ లైసెన్స్ నంబర్, చిరునామాపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్యాకింగ్‌పై పేర్కొన్న ఇంటి నంబర్ మున్సిపల్ రికార్డుల్లో లేదనే ఆరోపణలు ఉన్నాయి.
అదేవిధంగా 'స్టార్ టీ సేల్స్, గాంధీచౌక్' అనే చిరునామా కూడా ప్యాకింగ్‌పై కనిపిస్తున్నట్లు సమాచారం. వేర్వేరు చిరునామాలు, లైసెన్స్ వివరాలు ఉన్నప్పటికీ ప్యాకింగ్‌పై 'బార్గోడియా టీ' పేరు ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వివరాలన్నింటిపై సంబంధిత అధికారులు విచారణ చేసి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

**ప్రతి రోజూ లక్షల్లో వ్యాపారం?**
ఖమ్మం నగరంతో పాటు జిల్లాలో నకిలీ లేదా నాణ్యతపై అనుమానాలున్న టీ పొడి వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్క ఖమ్మం నగరంలోనే ఇలాంటి టీ పొడి ఔట్‌లెట్లు సుమారు 120 వరకు ఉన్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.
సాధారణంగా బ్రాండెడ్ టీ పొడి కిలో ధర రూ.600కు పైగా ఉండగా, ఈ రకమైన టీ పొడి కిలో రూ.200కే లభిస్తుండటంతో వినియోగదారులు ధరకు ఆకర్షితులవుతున్నట్లు తెలుస్తోంది.

**ప్యాకెట్‌పై నకిలీ సమాచారమా?**
టీ పొడి ప్యాకెట్‌పై ముద్రించిన సమాచారంపైనా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పావు కిలో ప్యాకెట్‌ను రూ.50కే విక్రయిస్తుండగా, ప్యాకెట్‌పై రూ.120గా ముద్రించి ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
అదేవిధంగా ప్యాకింగ్ తేదీ, చిరునామా, ఫుడ్ లైసెన్స్ నంబర్, ఇంటి నంబర్ తదితర వివరాల్లోనూ తేడాలు ఉన్నట్లు సమాచారం. ఈ అంశాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

**సుగంధ ద్రవ్యాల మిక్సింగ్?**
టీ పొడిలో సువాసన కోసం కొన్ని సుగంధ పదార్థాలను కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వినియోగదారులు దుకాణానికి వెళ్లినప్పుడు టీ పొడిలో మిక్సింగ్ చేయాలని అడుగుతున్నారనే సమాచారం కూడా వినిపిస్తోంది. అయితే ఏ పదార్థాలను ఎంత మోతాదులో కలుపుతున్నారనే విషయం అధికారుల తనిఖీల్లోనే స్పష్టమవ్వాల్సి ఉంది.




**టీ హబ్‌లకు సరఫరా?**
ఖమ్మం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిసిన టీ హబ్‌లకు ఈ టీ పొడి సరఫరా అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయం ఉన్న ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలోని టీ స్టాల్‌కు కూడా ఇదే తరహా టీ పొడి విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ ఆరోపణలు నిజమైతే వ్యవహారం ఏ స్థాయిలో కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. అయితే సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

**అనారోగ్యానికి కారణమా?**
ఇటీవల జిల్లాలో జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో కల్తీ లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. అయితే జ్వరాలు, దీర్ఘకాలిక అనారోగ్యాలకు కల్తీ టీ పొడే కారణమని నిర్ధారించడానికి వైద్యపరమైన ఆధారాలు అవసరం.
అనారోగ్యంతో వైద్యులను సంప్రదించే వారికి కొందరు వైద్యులు మద్యం, ధూమపానం వంటి అలవాట్లను తగ్గించాలని లేదా మానుకోవాలని సూచిస్తుంటారు. టీ వినియోగం విషయంలోనూ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి సూచనలు ఇస్తారు.
ఇంత పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి ప్యాకెట్లపై ఉన్న లైసెన్స్‌లు, చిరునామాలు, తయారీ వివరాలు, టీ పొడి నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

(ఈ వ్యవహారానికి సంబంధించిన సూత్రధారులు, పాత్రధారుల వివరాలు తదుపరి కథనంలో...)

# పేదల సంక్షేమమే ధ్యేయం

**⏭ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**టి మీడియా , అక్టోబర్ 3 , తల్లాడ:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం తల్లాడ మండలం పిన్నపాక గ్రామంలో మంత్రి 79 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి తో కలిసి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8,21,000 కోట్ల అప్పుల్లోకి నెట్టివేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా నిధులు వృధా చేశారని విమర్శించారు. పేదవారికి ఇళ్లు ఇవ్వాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి రాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇందులో ఇప్పటికే దాదాపు 2,25,000 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి శరవేగంగా పూర్తవుతున్నాయని వివరించారు. రెండవ విడతలో మరో 2.5 లక్షల ఇళ్లను అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పినపాక గ్రామంలో 79 మంది అర్హులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తున్నామని, వీటిలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఇతర సోదరీమణులు ఉన్నారని తెలిపారు.డ్వాక్రా మహిళలకు రూ. 70,000 కోట్ల మేర సున్నా వడ్డీ రుణాలు అందించడం జరిగిందని, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడంతో పాటు రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్



అందిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్ (200 యూనిట్ల వరకు), రేషన్ కార్డుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే రెండున్నర సంవత్సరాల పాలనలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని, పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారుకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల తోపాటు, స్థలాలు లేనివారికి స్థలాపట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేశామన్నారు. సర్వే చేసి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చుతామన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల అభ్యున్నతి, సంక్షేమం సాధ్యమని అన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. పిన్నపాక గ్రామానికి మొదటి విడత కింద 25 ఇళ్లను కేటాయించి, ఒక్కో ఇంటికి రూ . 5 లక్షల సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలను గుర్తించి నేడు 79 మంది అర్హులకు ప్లాట్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలకు అత్యున్నత గౌరవం ఇస్తూ, డిజిటల్ రేషన్ కార్డులను కుటుంబ యజమానులైన మహిళల పేరిటే అందజేస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ . 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి బోనస్ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పినపాక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లోయలోకి దూసుకెళ్లిన బస్సు..

**⏭ నలుగురు మృతి!**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
అనంతగిరి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అనంతగిరి నుంచి తాండూరు వైపు వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి రహదారి పక్కనున్న లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి పైగా గాయపడినట్లు వెల్లడించారు.
బస్సు లోయలో పడిపోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసేందుకు స్థానికులు తీవ్రంగా ప్రయత్నించారు.



బస్సు అనంతగిరి నుంచి తాండూరు వైపు వెళ్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని లోయ నుంచి బయటకు తీసుకువచ్చి చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రహదారి పరిస్థితులు, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రుల సంఖ్య, వారి పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# మెట్రోలో మంత్రుల బృందం

**⏭ బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వరకు ప్రయాణం**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ మెట్రోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణించారు. నగర ప్రయాణికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంత్రుల బృందం బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులపై ఆర్థిక భారం పడకుండా కాంబో పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**ప్రయాణికులకు ఎంతో సౌకర్యం**
ఆర్టీసీ–మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మెట్రో, ఆర్టీసీ సేవల సమన్వయంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యమని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులకు ఇక అయోమయం ఉండదన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ ప్రయాణం ప్రయాణికులకు సౌకర్యవంతమైన విధానమని ఆయన కొనియాడారు. కామన్ పాస్ చాలా మంచి, అనుకూలమైన విధానమని ప్రయాణికులు అంటున్నట్లు చెప్పారు. మెట్రో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునేలా తొలి కనెక్టివిటీగా ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

**సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యం**
మెట్రో––ఆర్టీసీ అనుసంధానాన్ని మరింత విస్తరిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇంటి నుంచి గమ్యస్థానం వరకు సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మెట్రో––ఆర్టీసీతో పాటు ఆటోలు, ఊబర్ సేవలను అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. చివరి గమ్యస్థానానికి చేరుకునేలా 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'పై దృష్టి పెట్టామని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అనుసంధానం చేస్తామన్న ఆయన, ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యంగా ఆర్టీసీ––మెట్రో కామన్ పాస్ సేవలను తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా కామన్ పాస్‌ను అందుబాటులోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకతే మన బలం

**⏭ రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయంపై బీఆర్ఎస్ వ్యూహరచన**

**టి మీడియా , అక్టోబర్ 3 , హైదరాబాద్ బ్యూరో :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ఆరేళ్ల క్రితం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే రెండున్నరేళ్ల క్రితం జరిగిన ఉపఎన్నికలో ఒక స్థానాన్ని ఆ పార్టీ కోల్పోయింది. దీంతో రానున్న రెండు పట్టభద్రుల స్థానాల ఎన్నికలు ప్రధాన ప్రతిపక్షానికి కీలకంగా మారాయి.

**కీలకంగా భావిస్తున్న బీఆర్?ఎస్ అగ్రనేతలు**
ఏడాదిన్నర క్రితం జరిగిన ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎన్నికలో బీఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలో దింపలేదు. సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం ఉన్న నేపథ్యంలో... ఫిబ్రవరిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ కీలకంగా భావిస్తోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వస్తామని అంచనాతో ఉన్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎన్నికల ఫలితాలను భవిష్యత్ రాజకీయాలకు అనుకూల సంకేతంగా మలుచుకోవాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది.

**సన్నాహక సమావేశాలతో జోష్**
ఎమ్మెల్సీ ఎన్నికలపై ఇప్పటికే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒకరు చొప్పున బాధ్యులను నియమించి వారి నమోదు, పోలింగ్ వరకు పర్యవేక్షించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు ప్రారంభమయ్యాయి.

**మళ్లీ రాకేష్ రెడ్డికే ఛాన్స్**
వరంగల్ –– నల్గొండ –– ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్‌లో దాదాపు స్పష్టత వచ్చినట్లు సమాచారం. గత ఉపఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలైన రాకేష్ రెడ్డికే మరోసారి అవకాశం కల్పించే అంశాన్ని పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే స్థానం నుంచి వాసుదేవరెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.
మహబూబ్‌నగర్ –– రంగారెడ్డి –– హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మాత్రం అభ్యర్థి ఎంపికపై బీఆర్ఎస్‌లో విస్తృత చర్చ జరుగుతోంది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల పేర్లు కొన్ని తెరపైకి వచ్చినప్పటికీ వారు పోటీకి అంతగా ఆసక్తి చూపడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, కాసాని వీరేశం తదితరులు అవకాశం కోసం ప్రయత్నిస్తున్నారు.